

## తెలంగాణ విద్యార్థుల హక్కుల కోసం కొత్త పోరాటం

ప్రజాజ్యోతి

వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

బుధవారం 17-09-2025 పేజీలు : 8

### వినయ్ భాస్కర్ డిమాండ్

హన్మకొండ 16 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి): హైదరాబాద్ సచివాలయంలో మంగళవారం మరోసారి విద్యార్థుల సమస్యలపై చర్చ మిన్నంటింది. రాష్ట్ర ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్‌తో కలిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావును కలిసి నీట్ కౌన్సిలింగ్‌లో స్థానికత నిబంధనల సడలింపు కోసం వినతి పత్రం సమర్పించారు.ప్రస్తుతం మెడికల్ ఎంబీబీఎస్ సీట్ల కేటాయింపులో స్థానిక అభ్యర్థిగా పరిగణించబడటానికి విద్యార్థులు కనీసం నాలుగేళ్లపాటు తెలంగాణలో చదివి ఉండాలి.అయితే ఉద్యోగరీత్యా ఇతర రాష్ట్రాల్లో పనిచేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ మరియు బ్యాంకింగ్ రంగ ఉద్యోగుల పిల్లలు ఈ నిబంధన కారణంగా నష్టపోతున్నారు. విద్యార్థుల అనుభవాలుహైదరాబాద్‌కు చెందిన రమ్య తండ్రి రైల్వే ఉద్యోగి. ఉత్తరప్రదేశ్‌లో పోస్టింగ్ రావడంతో రమ్య అక్కడే ఇంటర్మీడియట్ పూర్తి చేసింది. ఇప్పుడు ఆమె నీట్ లో మంచి ర్యాంక్ సాధించినా, తెలంగాణలో స్థానికురాలిగా పరిగణించడం లేదని కుటుంబం తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది.

మిగతా 7లో...



# పంట నమోదులో సాంకేతికత

వరంగల్, సెప్టెంబరు 15 : జిల్లాలో రైతుల వారీగా పంట నమోదు (డిజిటల్ క్రాప్ బుకింగ్) నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించడంతో పాటు విధివిధానాలను ఖరారు చేసింది. వ్యవసాయ విస్తరణ అధికారులు క్లస్టర్ల వారీగా క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి మొబైల్ యాప్‌లో ఫొటోలతో సహా వివరాలు నమోదు చేయాల్సి ఉంటుంది. ప్రతీ క్లస్టరులో రెండువేల ఎకరాల్లో డిజిటల్ క్రాప్ సర్వే చేయాలని ఆదేశాలు జారీచేసింది. క్లస్టర్ పరిధిలో పురుష వ్యవసాయ విస్తరణ అధికారులు రెండు వేల ఎకరాలు, మహిళా ఏఈవోలు 1800 ఎకరాలు డిజిటల్ సర్వే చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. జిల్లాలో సీజన్ల వారీగా ఏటా ప్రభుత్వం పంటల సమగ్ర సర్వే చేస్తుంది. సంబంధిత వ్యవసాయ సిబ్బంది పంట పొలాలను సందర్శించకుండా రైతులను అడిగి వివరాలు సేకరిస్తుండడంతో పంట ఉత్పత్తుల క్రయవిక్రయాల సమయంలో పలు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం డిజిటల్ క్రాప్ సర్వేకు శ్రీకారం చుట్టింది.

## జిల్లాలో పత్తి సేకరణకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ జిల్లా కలెక్టరేట్ సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి): మంగళవారం కలెక్టరేట్‌లో పత్తి కొనుగోలుపై సంబంధి త అధికారులు, ట్రేడర్లతో  కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పత్తికి క్వింటాల్కు కనీస మద్దతు ధర రూ.8,110 గా నిర్ణయించినట్లు తెలిపారు.

మిగతా 6లో...






4 లో..

## అర్హులైన పేదలకు త్వరలో డబుల్ బెడ్రూం ఇండ్లు పంపిణీ

కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు

నగరంలోని దేశాయిపేట, దూపకుంట లోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పరిశీలన

## పాము కాటుకు మహిళ మృతి



**భీమదేవరపల్లి,సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి):** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం దేశరాజ్‌పల్లి గ్రామానికి చెందిన లావుడియా రమేష్ భార్య కమల (35) పాము కాటుకు బలైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం%-% రమేష్ కుటుంబం మండలం లోని కొత్తపల్లి గ్రామ శివారులో నివసిస్తుండగా, తెలవారుజామున కమలకు పాము కాటేసింది. దీనితో భర్త రమేష్ ఆమెను ముల్కనూర్ సుధాకర్ హాస్పిటల్ కు తీసుకెళ్లాడు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ కమల మంగళవారం మృతి చెందింది. మృతురాలుకు ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉంది.ఈ ఘటనపై పోలీసులకు రమేష్ ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజు తెలిపారు.

## కాళేశ్వరం లో గోకులాష్టమి సేవా యాత్ర



**కాళేశ్వరం, సెప్టెంబర్ 16.ప్రజాజ్యోతిః** పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో శ్రీ కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి వారి అనుబంధ ఆలయం శ్రీ రామాలయంలో గోకులాష్టమి పురస్కరించుకొని మంగళవారం ఉదయం ప్రత్యేక పూజల అనంతరం రామాలయం నుండి ఊరేగింపు సేవా యాత్ర ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎస్ మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.అనంతరం ఉట్టి కొట్టె కార్యక్రమం జరిపారు. స్వామి వారి సేవయాత్ర లో కోలాట నృత్యలు భజనలు చేపట్టారు ఈ సేవాయాత్రలో ఆలయ అర్చకులు. సిబ్బంది.భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే



**నర్సంపేట/ప్రజాజ్యోతిః** రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకి స్వాగతం పలికి ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలంతా సంతోషంగా ఉండాలని భగవంతుడిని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## ప్రజాజ్యోతి వార్తకు స్పందించిన కార్యదర్శి కొత్త స్టాటర్ బాక్స్ ఏర్పాటు

**తరిగొప్పుల, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి):**



తరిగొప్పుల 9వ వార్డులో తాగునీటి సమస్యపై ప్రజాజ్యోతి పత్రికలో వార్త ప్రచురితమైన వెంటనే సంబంధిత శాఖ కార్యదర్శి స్పందించారు. వెంటనే చర్యలు తీసుకోవడంతో కొత్త స్టాటర్ బాక్స్ ఏర్పాటు ేయబడింది.ఈ చర్యతో తాగునీటి సమస్యకు పరిష్కారం లభించగా, వార్డ్ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు."మా సమస్యను ప్రజాజ్యోతి పత్రిక వెలుగులోకి తేవడంతోనే అధికారులు వెంటనే స్పందించారు. సమస్య పరిష్కరించినందుకు పత్రికకు, అధికారులకు కృతజ్ఞతలు" అని స్థానికులు పేర్కొన్నారు.

## దివంగత నేత మాజీ స్పీకర్ శ్రీపాదరావు పై పుట్ట మధు అనుచిత వ్యాఖ్యలు సరికాదు

### జిల్లా గ్రంధాలయ చైర్మెన్ కోట రాజబాపు




**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి):** దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ శ్రీపాదరావు పై పుట్ట మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా గ్రంధాలయ చైర్మన్ కోట రాజబాబు అన్నారు. మంగళవారం రోజు మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కోట రాజబాపు మాట్లాడుతూ స్వర్గస్తులైన శ్రీపాదరావు పై అనుచిత వ్యాఖ్యలు చేయడం అమానుషమని పుట్ట మధు తప్పుడు మాటలతో ఎదుటి వ్యక్తులను హేళన చేసే విధంగా మాట్లాడడాన్ని ఆయన ఖండించారు. శ్రీపాదరావు పై మాట్లాడితే పుట్ట మధును నియోజకవర్గంలో తిరుగ నీయకుండా చేస్తామని శ్రీపాదరావు అభిమానులుగా హెచ్చరిస్తున్నామని ఆయన అన్నారు.పెంచికలపేటలో జరిగిన సంఘటనకు రాష్ట్రమంత్రికి ఎలాంటి సంబంధం లేదని పుట్ట మధు ఇష్టమచ్చినట్టు మాట్లాడాన్ని వారు అగ్రహాం వ్యక్తం చేస్తూ ప్రజాస్వామ్యవాదులు తీవ్రంగా ఖండించాలని విజ్ఞప్తి చేశారు.సిబిఐ ఒకవైపు విచారణ ఆదేశించిన సందర్భంలో పుట్ట మధు ఒత్తిడికి లోనై ఉండి ఏం మాట్లాడాలో అర్థం కాకా ఎదుటి వ్యక్తిపై తప్పుడు విధానాలతో మాట్లాడుతున్నారని ఆయన అన్నారు.పోలీసులను నాయకులను భయభ్రాంతులను చేసి పుట్ట మధు మాట్లాడం విడ్డూరంగా ఉందన్నారు. గత పది సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వం లో ఉన్నారని పోలీసులను ఏ విధంగా ఉత్తరాల ద్వారా బదిలీ చేసిన సందర్భాలు అనేకంగా ఉన్నాయన్నారు. శ్రీపాదరావు అన్నారం అడవుల్లో హత్య స్థలంలో నీ ప్రభుత్వ ఆయాంలో కాంగ్రెస్ పెద్దలు నాయకులు అభిమానులు కట్టుకున్న స్మారక స్థూపం పై డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని అర్ధరాత్రి పెట్టాల్సిన అగత్యం ఎందుకు వచ్చింది అది చేయించింది నువ్వు కాదా అని కోటరాజబాబు సూటిగా ప్రశ్నించారు.నీ ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరించింది మర్చిపోయావా పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీని పూర్తిగా తిరస్కరించబడినప్పటికీ ఇంకా కాంగ్రెస్ పార్టీ మీద సోయి లేకుండా ఇష్టం వచ్చినట్లు శ్రీపాదరావు మంత్రి శ్రీధర్ బాబు శీను బాబులపై మాట్లాడడాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు సహించేది లేదని జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోటరా బాబు హెచ్చరించారు. వ్యక్తిగత దూషణలు చేస్తే ఊరుకోమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్బర్ ఖాన్ పుట్ట మధు పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయంగా ఎదుర్కొనకనే పుట్ట మధు మతిభ్రమించి అసత్యపు మాటలు మాట్లాడుతున్నాడని అక్బర్ ఖాన్ అన్నాడు. సిబిఐ విచారణ అనగానే పుట్ట మధుకు వణుకు పుట్టిందని మహాదేవపూర్ ఫ్యాక్స్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి అన్నారు. మహనీయులైన శ్రీపాదరావు మంత్రి శ్రీధర్ బాబు శీను బాబులపై పుట్ట మధు చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండిస్తూ ప్రజాస్వామ్య విలువలతో కూడినరాజకీయంగా మాటలు మాట్లాడాలనిహితవు పలికారు. ఈ. సమావేశంలోకాటారం మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఇర్షాద్ ఖాన్, పోత రామకృష్ణ,మాజీ దేవస్థానం చేర్మెన్ వామన్ రావు, మాజీ ఎంపీటీసీ సుధాకర్, మండల మైనార్టీ అధ్యక్షులు అశ్రర్ ఖురేషి, మండల ప్రధాన కార్యదర్శి శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘువేంద్ర,నాగరాజు, కోట సమ్మయ్య, బుర్రి శివరాజ్, రవిచందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

### అధికారులు సమన్వయంగా పని చేయాలి

### అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్



**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి)**

ఈ నెల 17 న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. నేడు తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా చేయాలిసిన ఏర్పాట్ల పైన మంగళవారం అదనపు కలెక్టర్ బెన్న లోమ్ తో కలిసి సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ టెలీ కాన్ఫెరెన్స్ నిర్వహించి పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరెట్ లో జరిగే ప్రజాపాలన దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథి గా ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య రానున్నారని తెలిపారు. కార్యక్రమ వివరాల గురించి అతిధికి, అలాగే ప్రోటోకోల్ ప్రకారంగా అందరికి ఇన్విటేషన్ ను అందించాలన్నారు. జెండా ఆవిష్కరణ, గార్డ్ ఆఫ్ ఆనర్ ఏర్పాట్లను డీసీపీ రాజమహేంద్ర నాయక్, వి ఐ పి, మీడియా, అధికారులకు ఇబ్బంది కలగకుండా సీటింగ్ గ్యాలరీ ని ఆర్డీ ఓ గోపిరామ్ ని, శానిటేషన్ నిర్వహణ సరిగ్గా ఉండాలని జనగామ మున్సిపల్ కమిషనర్ని,స్టేజ్ని అందం గా అలకరించాలని జిల్లా ఉద్యనవన శాఖ అధికారి ని, విద్యుత్ అంతరాయము లేకుండా చూడాలని.. విద్యుత్ శాఖ ని అలాగే ఫైర్ సేఫ్టీ జాగ్రత్త లు తీసుకోవాలని అగ్నిమాపాక శాఖ అధికారిని అదనపు కలెక్టర్ ఆదేశించారు. అనంతరం డీసీపీ, ఆర్డీవో, కలెక్టరెట్ ఏ ఓ, తహసీల్దార్ సంబంధిత అధికారులతో కలెక్టరెట్ లో జరుగుతున్న ఏర్పాట్లను అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ పరిశీలించారు.

## హెచ్‌పీ గ్యాస్ దందా... నెక్కొండలో అదనపు వసూళ్లు



**నెక్కొండ సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి):** నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్న తరుణంలో, గ్యాస్ సిలిండర్ వినియోగదారులపై అదనపు భారం పడుతోంది. నర్సంపేట నియోజకవర్గంలోని నెక్కొండ మండలంలో హెచ్‌పీ గ్యాస్ సిలిండర్ ధర ?924 ఉండగా, సప్లై చేసే ఆటో డ్రైవర్లు ?26 అదనంగా వసూలు చేస్తూ, సిలిండర్‌ను ?950కి అమ్ముతున్నారు. ఇలా రోజుకి మండలం మొత్తం అదనంగా వసూలు చేస్తున్నారు. ఈ అదనపు వసూళ్లపై సరైన వివరణ ఇవ్వకుండా, రవాణా ఖర్చుల పేరుతో ప్రజలను దోచుకుంటున్నారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. ప్రతి డెలివరీకి అధిక మొత్తం చెల్లించాల్సి వస్తుందని, దీనివల్ల తమ ఆర్థిక పరిస్థితిపై తీవ్ర ప్రభావం పడుతుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమ వసూళ్లను అరికట్టడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ దోపిడీపై తక్షణమే విచారణ జరిపి, అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వినియోగదారుల సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ప్రజల అవసరాలను ఆసరాగా తీసుకుని జరుగుతున్న ఈ దందాను వెంటనే నిలువరించాలని వారు కోరుతున్నారు.

# పారిశుద్ధ్య కార్మికుడి కుటుంబానికి అండగా బిఆర్ఎస్

- మైదం మహేష్ కుటుంబానికి ఇచ్చిన మాటకు కట్టుబడి
రూ.5. 50 లక్షల రూపాయలు పంపించిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్
- బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు,
ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి ఆధ్వర్యంలో అందజేత



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి)ః**
ములుగు జిల్లా ములుగు మండలంలోని మాధవరావు పల్లి గ్రామానికి చెందిన పారిశుద్ధ్య కార్మికుడు మైదం మహేష్ ఐదు నెలలుగా వేతనాలు ఇవ్వలేదని మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. కాగా మంగళవారం మైదం మహేష్ కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆర్థిక సాయం అందజేశారు.అట్టి సహాయాన్ని ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి,ములుగు జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ బాబు ఆధ్వర్యంలో మైదం మహేష్ నివాసానికి వెళ్లి వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి కేటిఆర్ చేసిన ఆర్థికసాయం పోస్టల్ శాఖ బాండ్లు అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ మాజీ ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామా రావు ఇచ్చిన మాట ప్రకారం రూ.5.50లక్షల రూపాయలు వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా నేతల ద్వారా అందించి మైదం మహేష్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలుపమని చెప్పారని తెలిపారు.వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.ములుగు జిల్లాలో కాంగ్రెస్ ప్రభుత్వం వేధింపులతో పథకాలు అందక వడగళ్ల వానతో నష్టపోయిన రైతుల ఆత్మ హత్యలు జరిగిన కాంగ్రెస్ ప్రభుత్వం చీమకుట్టినట్లుగా కూడా అనిపించడం లేనట్లు వ్యవహరిస్తుందే తప్పా బాధితులకు న్యాయం చేసే విధంగా వ్యవహరించడం లేదని విమర్శించారు.అలాగే మైదం మహేష్ మరణం కాంగ్రెస్ ప్రభుత్వ హత్యని ఆరోపించారు.చాలీచాలని జీతాలతో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను చిన్న చూపు చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్తారని,బాధితుని కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి సాయం అందజేయలేదని అన్నారు.అనంతరం బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి మాట్లాడుతూ..మైదం మహేష్ ఆత్మహత్య ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని ఆరోపించారు. ఐదు నెలల నుండి వేతనం అందడం లేదని ములుగు మున్సి పాలిటీలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు మైదం మహేష్ అధికారులను కోరినా కూడా జీతం ఇవ్వడం లేదని మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని ఈ ఆత్మహత్యకు కాంగ్రెస్ సర్కారే కారణమని విమర్శించారు.ఇందుకు సీఎం రేవంత్ రెడ్డి మంత్రి సీతక్క బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.బాధిత మైదం మహేష్ కుటుంబాన్ని ఆదుకోవాల్సిన సర్కార్ మహేష్ మరణంపై దుష్ప్రచారం చేయడం దుర్మార్గమని అన్నారు. మంచినీళ్లు అనుకోని పురుగుల మందు తాగినట్టు చెప్పి ఒక ఫేక్ వీడియోను సృష్టించి సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఆదుకోవాల్సిన సర్కార్ ఇలాంటి దుర్మార్గానికి ఒడిగట్టిందని మండిపడ్డారు. తప్పుడు చర్యలతో ప్రభుత్వ ఘోర వైఫల్యాలు కప్పుపుచ్చుకోలేరని అన్నారు.పారిశుద్ధ్య కార్మికుడు మైదం మహేష్ గత ఆరు నెలల వేతనం అందడం లేదని కూతురు వైద్యం చేయడానికి చేతిలో చిల్లిగవ్వ లేదని కుటుంబ పోషణ భారంగా మారిందని మనోవేదనకుగురై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడంతో ముగ్గురు ఆడపిల్లలు దిక్కులేనిస్థితి లో ఉన్నప్పుడు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉందని తెలిపారు.మృతి చెందిన మైదం మహేష్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవడం లేదని ప్రభుత్వానికి కను విప్పు కలగాలని ఉద్దేశంతో భిక్షాటన కార్యక్రమం చేసి ఆ మొత్తం వచ్చిన విరాళాం రూ.1 లక్షా1116 రూపాయలు వారి కుటుంబానికి అందింమని అన్నారు. కేవలం ములుగులోనే కాదు రాష్ట్రవ్యాప్తంగా సపాయి కార్మికులకు ప్రభుత్వం జీతాలు ఇవ్వలేని పరిస్థితుల్లో ఉందని విమర్శించారు.మైదం మహేష్ మరణంపై పూర్తి ఎంక్వయిరీ జరిపించాలని బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఆత్మ హత్య చేసుకున్న మైదం మహేష్ కుటుంబానికి ప్రభుత్వం నుండి రూ.50 లక్షల రూపాయల పరిహారం తోపాటు అతని భార్యకు ప్రభుత్వ ఉద్యోగం, ఇందిరిమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీఆధ్వర్యంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాలమేరకు వారి కుటుంబానికి రూ. 5,50,000 రూపాయలు అందజేశామని తెలిపారు. నెలలు గడుస్తున్నా జీతాలు ఇవ్వకపోవడంతో మనో వేదనతో కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు.సాక్ష్యాత్తు సిఎం రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న మున్సిపల్ శాఖలో ఇలాంటి ఘటనలు జరగడం దురదృష్టకరమని అన్నారు.స్థానిక మంత్రి సీతక్క ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం వల్లనే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్,తుమ్మ మల్లారెడ్డి, దుర్గం రమణయ్య,తాటి కృష్ణయ్య,ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి,పాలెపు శీనివాస్,లింగాల రమణా రెడ్డి,లకావత్ నరసింహ నాయక్,కుడుముల లక్ష్మీ నారాయణ,మాజీ జడ్పీటిసి సకినాల భవాని,గై అశోక్ రుద్రమదేవి,ములుగు టౌన్ ప్రెసిడెంట్ చెన్న విజయ్, గోపాల్ రెడ్డి,సినీయర్ నాయకులు పోమా నాయక్, మాజీ జడ్పీటిసి సకినాల భవాని,గై అశోక్,ఎంపి టిసిల పోరం జిల్లా అధ్యక్షుడు పోరిక విజయ్ రామ్ నాయక్,ములుగు మండల ప్రధాన కార్యదర్శి భూక్య మురళి,ములుగు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, ములుగు మండల ఉపాధ్యక్షుడు కవ్వంపల్లి బాబు,బైకాని సాగర్, మల్లంపల్లి మాజీ సర్పంచ్ చంద కుమారస్వామి,మాజీ ఎంపిటిసిలు దేవినేని స్వామిరావు,గొర్రెసమ్మయ్య, గండి కుమార్,మసిపెద్ది సత్యనారాయణరావు, జాటోత్ లాలు,జన్నారపు శీను,అనుముల సురేష్, డైరెక్టర్ వేల్పూరి సత్యం, మాదం సాగర్,బుల్లెట్ ఓదెలు,ముడతనపెల్లి మోహన్,సానికొమ్ము ఆదిరెడ్డి,పాడియా చంటి, అంకూస్,లియాకత్ అలీ, భూక్య అమర్ సింగ్,గజ్జి నగేష్,ఇరుప విజయ, మాజీ సర్పంచులు మాజీ ఎంపీ టీసీలు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు,యూత్ నాయకులు, జిల్లా మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలపై ఎస్పి కిరణ్ ఖరే ఉక్కుపాదం

**నిషేధిత గంజాయి అరికట్టడమే ధ్యేయం**

**జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి) ః**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ జిల్లాలో నిషేధిత మాదక ద్రవ్యాల పై ఉక్కు పాదం మోపుతమని గంజాయి మాదక ద్రవ్యాల పై పోలీస్ అప్రమత్తంగా ఉండాలని స్కూలు కాలేజీల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ప్రధానంగా యువత దీనికి బానిసై వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని గంజాయి ద్వారా ఎందరో జీవితాలు ఆగమైపోయాయని ఈ ప్రమాదకర ద్రవ్యాలపై పోలీస్ ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ఎప్పటికప్పుడు ప్రజలతో మమేకమై వీటి పైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎవరైనా గంజాయి సాగుచేసిన వారిని ఉపేక్షించేది లేదని ప్రజలు సహకరించాలని జిల్లా ఎస్పి కిరణ్ ఖరే ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## పోషణ్ బి పడాయి బి కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లకు శిక్షణ కార్యక్రమం



**జనగామ (కొడకండ్ల) సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి) :**
కొడకండ్ల ప్రాజెక్ట్ పరిధిలో ఉన్న అన్ని అంగన్వాడీ టీచర్లకు పోషణ్ బి పడాయి బి ప్రోగ్రాం పై శిక్షణ తరగతుల కార్యక్రమాన్ని మంగళవారం రామవరం రైతు వేదిక, కొడకండ్ల ఐకెపి సెంటర్లో రెండు బ్యాచిలుగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిడిపిఓ సత్యవతి మాట్లాడుతూ పోషణ్ బి పడాయి బి కార్యక్రమంలో అంగన్వాడీ లో అవలంబిస్తున్న ప్రీస్కూల్ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధతో అందరి పిల్లలకు ఆట పాటలతో చిన్న తనం నుంచే పిల్లలకు మంచి అలవాట్లు దినచర్యను నేర్పిస్తూ ప్రైవేటు స్కూల్ దీటుగా విద్యను అందించడం తో పాటు చక్కటి పోషకాహారం అందిస్తూ చక్కటి కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ సరళ, సావిత్రి, శ్రీదేవి తహేర బేగం, ఝాన్సీ రాణి, ఆసిస్టెంట్స్ శరత్ బాబు, నవీన్ నాయుడు, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ సోమయ్య ,అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## శరవేగంగా బుగులోని జాతర పనులు



**రేగొండ ప్రజాజ్యోతి సెప్టెంబర్ 16ః**
శరవేగంగా బుగులోని వెంకటేశ్వర స్వామి వారి జాతర పనులు జరుగుతున్నట్లు జాతర చైర్మన్ రొంటాల వెంకటస్వామి తెలిపారు.ఈ మేరకు చైర్మన్ మంగళవారం గ్రామ కమిటీ నాయకులతో కలిసి జాతర అభివృద్ధి పనులను పరిశీలించారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సహకారంతో జాతరలో నీటి గుండం,మంచినీటి బావి,కొండపైకి ఎక్కే మెట్ల మార్గం వెడల్పు కార్యక్రమాలు రూ.2 కోట్ల నిధులతో పనులు ప్రారంభమయ్యాయని నవంబర్ మాసంలో వచ్చే జాతరకు భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించి అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని చైర్మన్ వెంకటస్వామి తెలిపారు.ఈ కార్యక్రమంలో తిరుమలగిరి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మల విజేందర్,నాయకులు పల్నాటి శ్రీను,జాతర అర్చకులు కుర్మాచలం వెంకటేశ్వర్లు,యాట ప్రశాంత్,తదితరులు పాల్గొన్నారు.

# ఇండోర్ లో కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ ను సందర్శించిన మేయర్, కార్పొరేటర్లు, అధికారులు

## గ్యాస్ తయారీ అనంతర వ్యర్థాలతో కంపోస్ట్ తయారీ



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 16(ప్రజాజ్యోతి):** స్టడీ టూర్ లో భాగంగా ఇండోర్ లో పర్యటిస్తున్న బల్దియా మేయర్, కార్పొరేటర్లు, అధికారుల బృందం మంగళవారం ఇండోర్ లో సుమారు 15 ఎకరాల్లో నిర్మించిన కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ యూనిట్ ను నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి కార్పొరేటర్ లు అధికారులు క్షేత్ర స్థాయిలో సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్లాంట్ ను పర్యవేక్షిస్తున్న అక్కడి అధికారులు ప్లాంట్ నిర్వహణ తీరును తెలియజేస్తూ కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ (సిబిపి) యందు 550 టన్నుల తడి చెత్తను పిపిపి మోడ్ ద్వారా కంప్రెస్డ్ బయో గ్యాస్ (సిబిజి)గా మార్చడం జరుగుతుందని, దాదాపు ప్రతిరోజు 17 వేల కిలోల బయో గ్యాస్ ఉత్పత్తి అవుతుందని, 15 ఎకరాల్లో ప్లాంటును ఏర్పాటు చేసి సేకరించిన తడి చెత్త ను వివిధ రకాల పద్ధతుల ద్వారా బయోగ్యాస్ గా మార్చి ఉత్పతి చేసిన గ్యాస్ ను వారి యొక్క రవాణా వాహనాలకు, పరిశ్రమలకు, గృహాల వినియోగానికి పంపించడం జరుగుతుందని బయోగ్యాస్ అనంతరం మిగిలిపోయిన చెత్త (సాలిడ్ వేస్ట్) ను కంపోస్ట్ గా మార్చి అట్టి ఎరువును కూడా విక్రయించడం జరుగుతుందని ప్లాంట్ అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రీజ్వానా మసూద్, షమీమ్ వివిధ డివిజన్ లకు చెందిన కార్పొరేటర్ లు సిఎంహెచ్ఓ డా.రాజారెడ్డి, సిహెచ్ఓ రమేష్, ఇంచార్జి ఎస్ఈ, సిటీ ప్లానర్ లు మహేందర్, రవీందర్ రాడేకర్, డిఎఫ్ఓ శంకర్ లింగం తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు త్వరలో డబుల్ బెడ్రూం ఇండ్లు పంపిణీ

## కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు

## నగరంలోని దేశాయిపేట, దూపకుంట లోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పరిశీలన



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 16(ప్రజాజ్యోతి):** వరంగల్ తూర్పు నియోజకవర్గం దూపకుంట మరియు దేశాయిపేట లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మరియు వరంగల్ రాంకీ లో నిర్మిస్తున్న నూతన కలెక్టర్ ఆఫీస్ కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు మాట్లాడుతూ నూతన కలెక్టర్ ఆఫీస్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు తెలియజేశారు. పేదల కల సహకారం అయ్యేలా అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను త్వరలోనే పంపిణీ చేస్తామని తెలిపారు. పేదవారి ఆశయాన్ని నెరవేర్చడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల ముందు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేరుస్తామని ఈ సందర్భంగా కొండ మురళి తెలిపారు. కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వరంగల్ తూర్పు నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేయడమే మా లక్ష్యం అని కొండా మురళి తెలిపారు. కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గంనకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులుగా గోలి తిరుపతయ్య ఏకగ్రీవంగా ఎన్నిక

## రిటైర్డ్ ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులు

## కొమ్మిడి మల్లారెడ్డి ఆధ్వర్యంలో



**ఎల్కతుర్తి సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి):** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని గోల్డెన్ స్మైల్ స్కూల్లో జరిగిన రిటైర్డ్ ఉపాధ్యాయులు ఎల్కతుర్తి మండల కేంద్రంలో హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారులు సంజీవరెడ్డి, నరసింహారెడ్డి, ఆధ్వర్యంలో ఎల్కతుర్తిలో ఎన్నికలు జరుపుకున్న రిటైర్డ్ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు గా ఎల్కతుర్తి గ్రామానికి చెందిన గోలి తిరుపతయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు యూనిటీ కార్యదర్శిగా పెరుమాండ్ల రామస్వామి కోశాధికారిగా సూరారం గ్రామానికి చెందిన పిట్టల రమేష్, జీలుగుల గ్రామానికి చెందిన పెద్ది కిషన్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ గా కె. వెంకటయ్య, ఎల్కతుర్తి గ్రామానికి చెందిన వైస్ ప్రెసిడెంట్ గౌడిశాల శశికళ, బి. శ్రీనివాస్ రావు, జి. దశరథం ఎర్రబెల్లి మాధవరావు, నిరంజన్ రావు, గౌరవ అధ్యక్షులుగా కె. మల్లారెడ్డి ఎన్నికయ్యారు ఈ సందర్భంగా అధ్యక్షులు తిరుపతయ్య మాట్లాడుతూ, రిటైర్డ్ అయిన ఉద్యోగులందరికీ అందుబాటులో ఉండి నా వంతు సహాయ సహకారాలు సేవలు అందిస్తానని అన్నారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# తూర్పు మహిళా డిగ్రీ కళాశాలలో ఓజోన్ దినోత్సవం




**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 16(ప్రజాజ్యోతి):** సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రి వరంగల్ తూర్పు కళాశాలలో రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ ఓజోన్ దినోత్సవం ను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూమిపై జీవజాతిని రక్షించే ఓజోన్ పొర ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం మరియు దాని క్షీణత వల్ల కలిగే హానికర ఫలితాల గురించి విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో పోస్టర్ ప్రదర్శన లో పాల్గొని ఓజోన్ ప్రాముఖ్యత, దాని క్షీణతకు గల కారణాలు, పర్యావరణాన్ని కాపాడేందుకు తీసుకోవలసిన చర్యలపై సృజనాత్మక ఆలోచనలను తమ పోస్టర్లలో ప్రతిబింబించారు. అదేవిధంగా, విద్యార్థులు ఓజోన్ అంటే ఏమిటి, ఓజోన్ పొర క్షీణత వల్ల కలిగే హానికర ఫలితాలు, ఓజోన్ ను ఎలా సంరక్షించాలి అనే అంశాలపై ప్రసంగాలు చేశారు. వారు అల్ట్రావయలెట్ కిరణాలు, గ్లోబల్ వార్మింగ్, చర్మవ్యాధులు, పర్యావరణ అసమతౌల్యం వంటి సమస్యలను వివరించారు. అలాగే, ఓజోన్ పొరను క్షీణింపజేసే రసాయనాల వినియోగాన్ని తగ్గించడం, పర్యావరణహిత చర్యలను అనుసరించడం మరియు సమాజంలో అవగాహన పెంచడం అవసరమని సూచించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డా.వి.రాధిక, రసాయన శాస్త్ర విభాగాధిపతి డా.కె.స్వప్న, మరియు అధ్యాపకులు డా.ఎల్ హారతి, స్వప్నరాణి, పీ మాణిక్య రేఖ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించి, పర్యావరణ పరిరక్షణలో మరింత బాధ్యత వహించి, భవిష్యత్ తరాల కోసం స్థిరమైన వాతావరణాన్ని సృష్టించాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# నాల్గోతరగతి ఉద్యోగురాలుకు ఘణంగా సన్మానం



**జనగామ (కొడకండ్ల) సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి) :** మండలంలోని యంపిపిఎస్ పాఠశాలలో ఆఫీస్ సభార్డినేట్ గా విధులు నిర్వహిస్తున్న సరోజన మండల స్థాయి ఉత్తమ అవార్డు అందుకున్న సందర్భంగా మంగళవారం నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం తరపున ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొడకండ్ల దేవరుప్పల పాలకుర్తి ఫోర్త్ క్లాస్ యూనియన్ అధ్యక్షులు నవీన్, సీతారామ ఆంజనేయులు, అమరేందర్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం



**జనగామ (కొడకండ్ల) సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి) :** భారత రత్న మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధకృష్ణ పుట్టినరోజు సందర్భంగా బారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన గురుపూజోత్సవ కార్యక్రమం మండల కేంద్రంలో విధ్యాశాఖ ఆద్వర్యంలో మంగళవారం ఎంపిడీఓ కార్యాలయంలో మండలంలోని 18 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ, వైస్ ఛైర్మన్ కజియారాణి, ఎంపిడివో నాగశేషాద్రి సూరి, డిటి పద్మావతి, స్కూల్ కాంప్లెక్స్ ప్రదానోపాధ్యాయులు, గెజిటెడ్ హెచ్ఎం లు, వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, ఉత్తమ ఉపాధ్యాయ కుటుంబ సభ్యులు తధితరులు పాల్గొన్నారు.

# నిజాం నియంతృత్వ పాలనను అంతమొందించిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం

**-సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గాదె ప్రభాకర్ రెడ్డి**

**హసన్‌పర్తి, సెప్టెంబర్-16(ప్రజాజ్యోతి):** హైదరాబాద్ నిజాం అమానుషమైన నియంతృత్వ ఫ్యూడల్ విధానాలతో ప్రజలను అణగదొక్కుతూ, స్త్రీలకు రక్షణ లేకుండా వెట్టి చాకిరి కొనసాగిస్తూ, ప్రజలను నిరంతరం భయభ్రాంతులకు గురిచేసే నిజాం దొరల గుండాలను మట్టికరిపించిన చారిత్రక పోరాటమే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమని సీపీఐ(ఎం) హనుమకొండ జిల్లా కార్యదర్శి గాదె ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం హసన్‌పర్తి మండల కేంద్రంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు అధ్యక్షతన సాయుధ పోరాట వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, నిజాం సాయుధ దళాలు, రజాకార్ గుంపులు, జాగీర్దారులు, భూస్వాములు రైతులు, వ్యవసాయ కార్మికులు, స్త్రీలపై లాఠీలు, తూటాలు కురిపిస్తుంటే మట్టి మనుషులుగా మారిన ప్రజలు చైతన్యంతో తిరగబడి దొరల పెత్తనాన్ని ఛేదించి, నిజాం సైన్యాన్ని, వారి గుండాలను మట్టికరిపించిన ఘన చరిత్ర సాయుధ పోరాటమని గుర్తుచేశారు. విప్లవ వీరులు అర్పించిన ప్రాణత్యాగాల




ఫలితంగానే తెలంగాణ విముక్తి సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించి హిందూ-ముస్లిం ఘర్షణగా చూపించేందుకు చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టాలని, ఈ చరిత్రను నిజస్వరూపంలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు వేలు రజిత, మండల కమిటీ సభ్యులు సుచందర్, వేలు సుమన్, మౌనిక, సురేందర్, స్వరూప, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏలేటి సోమిరెడ్డి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు ప్రతినెల వేతనాలు చెల్లించాలి**

**టి డి వి వి.జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య**

**నల్లబెల్లి/ సెప్టెంబర్ 16( ప్రజా జ్యోతి ):** నెలనెలా వేతనాలు సక్రమంగా అందకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఆత్మహత్యకు పాల్పడిన పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ ఏలేటి సోమిరెడ్డి కుటుంబాన్ని ప్రభుత్వం అండగా నిలవాలని తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య ముఖ్యమంత్రిని కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని పోస్టాఫీస్ ద్వారా ముఖ్యమంత్రికి వినతిపత్రం పంపిన అనంతరం ఆయన మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కార్యాలయంలో నాలుగు నెలలుగా వేతనాలు అందకపోవడంతో



సోమిరెడ్డి ఆత్మహత్య చేసుకోవడం మాకు చాలా బాధ కలిగించింది. ఇంటి పెద్ద దిక్కును కోల్పోయిన ఆ కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సాయం అందించాలి అని పేర్కొన్నారు. మృతుడి కుటుంబంలోని ఒకరు ప్రభుత్వ ఉద్యోగం పొందేలా చర్యలు తీసుకోవాలని, ఆ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు నెలనెలా వేతనాలు క్రమం తప్పకుండా చెల్లించే విధానం ప్రభుత్వం ఖరారు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ధారా రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రేగొండ మండల కేంద్రంలో ఫిజియోథెరపీ క్లినిక్ ప్రారంభం

**ఫిజియోథెరపీ దివ్య ఔషధం-బిజెపి జిల్లా అధ్యక్షుడు నిశిధర్ రెడ్డి**





**రేగొండ ప్రజాజ్యోతి సెప్టెంబర్ 16:** ఫిజియోథెరపీ దివ్య ఔషధం లాంటిది అని జయశంకర్ భూపాలపల్లి జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్ రెడ్డి అన్నారు. ఉమ్మడి రేగొండ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ప్రక్కన చిట్యాలకు వెళ్లే రహదారి లో నూతనంగా ఏర్పడిన ఆద్య ఆక్యుపంక్చర్ చీరోప్రాక్ట్.. క్లినిక్ ను ముఖ్యఅతిథిగా ఎంపీపీ పున్నం రవి,ఏడునూతల నిషిధర్ రెడ్డి విచ్చేసి ప్రారంభించారు. అనంతరం క్లినిక్ యజమాని డా.దాసరి మహేష్ కి శుభాకాంక్షలు తెలిపి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత బిజీ జీవితంలో ఆరోగ్యం గా ఉండటం చాలా అవసరం అని,అందుకు ప్రజలు అందరూ తగు జాగర్తలు తీసుకోవాలని,అదే విధంగా ఆరోగ్యాభివృద్ధి కోసం ఆద్య ఆక్యుపంక్చర్ చీరోప్రాక్ట్ క్లినిక్ లాంటి ఆరోగ్య కేంద్రాల అవసరం ఎంతో ఉందన్నారు. ఇక్కడి వారి ఆరోగ్యం కోసం ఈ క్లినిక్ ప్రారంభించిన మహేష్ నీ అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ ఉపసర్పంచ్ గండి తిరుపతి గౌడ్,పద్మశాలి సంఘం అధ్యక్షులు నామాల రమేష్,వెల్దండి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం ఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి**

**రాయపర్తి సెప్టెంబర్ 16 ప్రజా జ్యోతి:** మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అధికారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంగళవారం రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి పంపిణీ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూపాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశశ్విని ఝాన్సీ రేడ్డి,టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీకార్యాలయంలోమండలంలోని మైలారం గ్రామానికి చెందిన హాసన్,గణేష్ కుంట తండా చెందిన సాయి ప్రేమ్ బందనపల్లి గ్రామానికి చెందిన కౌడగాని రమ లకు మంజూరైన సీ ఎం ఆర్ ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందించినరాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలోమండల సీనియర్ నాయకులు ఊళ్లేంగల యాదగిరి,మండల యూత్ అధ్యక్షుడు కళ్యాణ్ గౌడ్,మండల సీనియర్ నాయకుడు మునవత్ రవి, మండల నాయకులు ఎల్లారెడ్డి,కిషన్ నాయక్,జలగం యాకయ్య,బసటి కిషన్,దేదావత్ రామ,వీరు, యాకుబ్,యాకయ్య, రాయపర్తి పట్టణ యూత్ అధ్యక్షుడ ప్రవీణ్, నిమ్మ్యా తదితరులు పాల్గొన్నారు.



# ప్రశ్నాపత్రాల రూపకల్పన పకడ్బందీగా చేపట్టాలి

**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి) :** ప్రశ్నాపత్రాల రూపకల్పన పకడ్బందీగా చేపట్టాలని జిల్లా విద్యా శాఖాధికారి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో జిల్లా ఉమ్మడి పరీక్షల విభాగం (డిసిఈబి) ఆధ్వర్యంలో ఎస్.ఎ%-%1 ప్రశ్నాపత్రాల తయారీతో పాటు ధృవీకరణ, నిర్ధారణ విషయమై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యా శాఖాధికారి, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ మాట్లాడుతూ ప్రశ్నాపత్రాల రూపకల్పనలో ఖచ్చితత్వం పాటించాలని, పాఠ్యాంశాల సంపూర్ణత, విద్యార్థుల స్థాయికి తగిన కఠినత ఉండాలని సూచించారు. రహస్యత అత్యంత ముఖ్యమని అన్నారు. ప్రశ్నాపత్రాల ముసాయిదా, ముద్రణ, పంపిణీ వంటి ప్రక్రియలో పూర్తిగా గోప్యత అత్యంత అవసరం అన్నారు. ప్రాథమిక స్థాయిలో (1వ తరగతి నుండి 5వ తరగతి వరకు) ఉన్నత స్థాయిలో (6వ తరగతి నుండి 10వ తరగతి వరకు) పరీక్షల సజావుగా నిర్వహణ కోసం నిర్ణయించిన సమయపట్టికను పాటించాలన్నారు. ఈ సమావేశంలో డిసిఈబి కార్యదర్శి జి. చంద్రబాను, సహాయ కార్యదర్శి , మెరుగు రామరాజు, 32 మంది విషయ నిపుణులు పాల్గొన్నారు.



## ఖేలో ఇండియా పోటీలలో

## పతకాలు సాధించిన పలువురు విద్యార్థులు

**భూపాలపల్లి టౌన్ , ప్రజా జ్యోతి, సెప్టెంబర్ 16.** వరంగల్ జిల్లా



కేంద్రంలోని స్థానిక మున్సిపల్ ఇండోర్ స్టేడియంలో ఈనెల 14వ తేదీన జరిగిన ఖేలో ఇండియా కిక్ బాక్సింగ్ 2025-26 పోటీలలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చెందిన తమ విద్యార్థులు పాల్గొని పలు విభాగాలలో పతకాలు సాధించినట్లు సీనియర్ మాస్టర్, కిక్ బాక్సింగ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటే శ్రీనివాస్ ( మాదాసి ) మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భముగా మాస్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ చిల్డ్రన్స్ విభాగంలో ఆరాధ్య రజత పతకం, అక్షర కాంస్య పతకం, ఎంగెస్ట్ విభాగంలో రితిక రాజ్ బంగారు పతకం, మాదాసి విధిష దేవి రజత పతకం,సంజన శ్రీ రజత పతకం, నవ్య శ్రీ రజత పతకం సాధించినట్లు పేర్కొన్నారు. పతకాలు సాధించిన తమ విద్యార్థులను పోటీల నిర్వాహకులు ప్రత్యేకంగా అభినందించినట్లు ఈ సందర్భంగా మాస్టర్

# పాల ఉత్పత్తిదారుల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ ముందు ఉంటా

**విజయ డెయిరీ సర్వసభ్య సమావేశంలో : ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డీ**



**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి) :** పాల ఉత్పత్తిదారుల సంక్షేమం కోసం తాను ఎల్లప్పుడూ ముందు ఉంటానని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. జనగామ పట్టణ కేంద్రంలో మంగళవారం విజయ డెయిరీ సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో విజయ డైరి ఛైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, “అసెంబ్లీలో మాట్లాడే మొదటి అవకాశం వచ్చినప్పుడు నేను జనగామ పాల రైతుల కోసం మాత్రమే మాట్లాడాను” అని గుర్తుచేశారు. గత పది సంవత్సరాలుగా నీటి కొరత సమస్యలేమీ లేవని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాల పాలనలోనే రైతులకు నీటి కొరత సమస్య ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. రైతుల సమస్యలపై నిరంతరం కృషి చేస్తానని, పాల ఉత్పత్తిదారుల సంక్షేమం కోసం తాను ఎల్లప్పుడూ ముందు ఉంటానని ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో పాల ఉత్పత్తిదారులు, పాడి రైతులు విస్తృతంగా పాల్గొన్నారు.

# గోవుల సంరక్షణతో పర్యావరణ చైతన్యం సాధ్యం

**-మండల గో ప్రముఖ్ కట్కూరి తిరుపతి రెడ్డి**

**- వైష్ణవ టకురా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మండల స్థాయి అవగాహన పోటీలు**



**గణపురం(ప్రజాజ్యోతి సెప్టెంబర్16 :** గోవుల సంరక్షణ ద్వారా భూసారం సంరక్షణ, కాలుష్య నియంత్రణతో పాటు పర్యావరణ చైతన్యం సాధ్యమవుతుందని మండల గో ప్రముఖ్ కట్కూరి తిరుపతి రెడ్డి తెలిపారు. వైష్ణవ టకురా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం గణపురంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు ‘గోవు %-% పర్యావరణ పరిరక్షణలో శాస్త్రీయ విజ్ఞానం’ అనే అంశంపై మండల స్థాయి అవగాహన పోటీలలను జిల్లా గో ప్రముఖ్ సదాశివరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల గో ప్రముఖ్ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ, గోవుల సాంస్కృతిక, శాస్త్రీయ, పర్యావరణ ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేయడం ద్వారా వారిలో పర్యావరణ స్పృహను పెంపొందించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని పేర్కొన్నారు. గణపురం ఉన్నత పాఠశాల హెచ్ఎం దేసు సతీష్ కుమార్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులలో సృజనాత్మకత, శాస్త్రీయ దృక్పథాన్ని ప్రోత్సహిస్తాయని, గోవుల పట్ల గౌరవం, పర్యావరణ సంరక్షణ బాధ్యతను విద్యార్థులు గుర్తించేలా చేస్తాయని అన్నారు. సుమారు వెయ్యి మంది విద్యార్థులు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. విజేతలైన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేసి, వారికి ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లాలో పత్తి సేకరణకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**




**వరంగల్ జిల్లా కలెక్టరేట్ సెప్టెంబర్ 16(ప్రజా జ్యోతి):** మంగళవారం కలెక్టరేట్‌లో పత్తి కొనుగోలుపై సంబంధి త అధికారులు, ట్రేడర్లతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పత్తికి క్వింటాల్కు కనీస మద్దతు ధర రూ.8,110 గా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ ఖరీఫ్ జిల్లాలో లక్షా 81 వేల 547 ఎకరాల్లో పత్తి సాగైందని,11,85,470 క్వింటాళ్ల దిగుబడి అంచనా వేశామని తెలిపారు. జిల్లాలోని 4 ఏఎంసిల లోని 27 జిన్నింగ్ మిల్లుల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యం లో రైతు వేదికల్లో పత్తి కొనుగోలుపై రైతులకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. పత్తి కొనుగోళ్లకు రైతుల ఆధార్ ప్రమాణిక మని, రైతులందరు తమ బ్యాంక్ ఖాతాలను ఆధార్ తో అనుసంధానం, కిసాన్ ఆప్ లో నమోదు చేసుకునే విధంగా వ్యవసాయశాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, జిల్లా వ్యవసాయాధికారి అనురాధ, జిల్లా తూనికలు కొలతల అధికారి మనోహర్, సీసీఏ, విద్యుత్, రవాణా, పోలీస్ అధికారులు, ట్రేడర్లు తదితరులు పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్ లో మహిళ ప్రసవం తల్లి బిడ్డ క్షేమం



**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్16:** గణపురం మండలంలోని అప్పయ్యపల్లి గ్రామానికి చెందిన దొంతుల కోకిల 108 అంబులెన్స్ లోనే ప్రసవించింది. మంగళవారం ఆమెకు పురిటి నొప్పులు రాగా కుటుంబ సభ్యులు ఇంటి నుండి గణపురం పీహెచ్ సి కి తరలించి 108 అంబులెన్స్ కు ఫోన్ చేయగా రేగొండ లో ఉన్న 108 అంబులెన్స్ గణపురం పీహెచ్ సి నుండి ములుగు డిస్టిక్ హాస్పిటల్ కు తరలిస్తుండగా మార్గ మధ్యలో పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో అంబులెన్స్ లో ఉన్న టెక్నీషియన్ గమనించి 12:50సమయంలో నర్సాపూర్ గ్రామ శివారులో రోడ్డు పక్కన అంబులెన్స్ నిలిపివేసి నార్మల్ డెలివరీ చేశారు. కోకిల ఆడ బిడ్డకు జన్మనిచ్చింది తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారు. వారిద్దరిని ములుగు డిస్టిక్ హాస్పిటల్ కి తీసుకువెళ్లి అడ్మిట్ చేశారు. 108 సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ రుషగాని శంకర్ రావు పైలట్ శెట్టి శ్రీనివాస్ ఆశ వర్కర్ పద్మ కోకిల భర్త ప్రసాద్ ఉన్నారు. సంయమనంతో అంబులెన్స్ లోనే ప్రసవం చేసిన సిబ్బందిని 108 జిల్లా మేనేజర్ మేరుగు నరేష్ యాదవ్ అభినందించారు.

## ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మహిళలకు ప్రత్యేక డ్రైవ్



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 16(ప్రజాజ్యోతి):** జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ డాక్టర్ సత్య శారదా దేవి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ, కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన “స్వస్తినారి సశక్త పరివార్ అభయాన్” కార్యక్రమాలు 15రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు తెలిపారు. బుధవారం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దేశాయిపేటలో మంత్రి కొండ సురేఖ ముఖ్య అతిథిగా హాజరై ఇట్టి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు లలో మహిళలకు అన్ని రకాల వైద్య సేవలు చేయడానికి వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది మరియు ఏరియా హాస్పిటల్ వర్ధన్నపేట, ఎంజీఎం హాస్పిటల్, గవర్నమెంట్ ప్రభుత్వ హాస్పిటల్ నర్సంపేట నుండి గైనకాలజీ, నేత్ర నిపుణులు, ఈఎన్టీ నిపుణులు, డెర్మటాలజీ, సైక్రియాటి, డెంటల్ సర్జరీ తదితర వైద్యులచే సేవలందిస్తామని తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వారి ఆరోగ్య సమస్యలను ఈ శిబిరాలలో పరీక్షలు చేయించుకొని తగు చికిత్సలు చేసుకోవాలని ఈ సందర్భంగా డీఎం అండ్ హెచ్ఓ సాంబశివరావు కోరారు.

## శ్రీభద్రకాళీ దేవస్థానం,దేవాలయ ధర్మ కర్తగా మూగా శ్రీనివాస్ తో ప్రమాణ స్వీకారం

**కార్య నిర్వహణాధికారి సునీత ఆధ్వర్యంలో.**



**హన్మకొండ 16 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** కార్యనిర్వహణాధికారి సహాయ కమీషనర్, రావుల సునీత మాట్లాడుతూ మంగళవారం దేవాలయ ధర్మ కర్తగా మూగా శ్రీనివాస్ తో దేవాలయ సహాయ కమీషనర్ కార్య నిర్వహణాధికారి రామల సునీత ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ డ బి. శివ సుబ్రహ్మణ్యమ్,ధర్మకర్తలు శ్రీ కారతి వెంకటేశ్వర్లు,అనంతుల శ్రీనివాస్,ప్రధా నాఅర్చకులు కులు శ్రీ భద్రకాళి శేషు,పర్యవేక్షకులు శ్రీ జి.కాంతికుమార్,హరినాథ్ సిబ్బంది మరియు భక్తులు పాల్గొన్నారు.

## వాహన చోదకులు ప్రయాణీకులు తస్మాత్ జాగ్రత్త.

**దుమ్ము కారణంగా శ్వాస కోశ,కంటి సమస్యలు.**

**ఎల్కతుర్తి సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి):**ఎల్కతుర్తి మండల పరిధిలోని



సూరారం పెట్రోల్ పంపు వద్ద జరుగుతున్న నూతన హైవే రోడ్డు నిర్మాణ పనుల వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు పనులు వేగంగా సాగుతున్నప్పటికీ, పనుల నాణ్యత నియంత్రణ లేకపోవడం, తగినంత నీటి పిచికారీ చేయకపోవడం వలన విపరీతమైన దుమ్ము ఎగసిప డుతోంది.మోటార్ సైకిళ్లు, ఆటోలు, బస్సులు, లారీలు దుమ్ములో ప్రయాణించాల్సి రావడం వల్ల డ్రైవర్లు, ప్రయాణికులు, పాదచారులు గణనీయంగా ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. ముఖ్యంగా విద్యార్థులు, వృద్ధులు, మహిళలు ఈ దుమ్ము కారణంగా శ్వాసకోశ సమస్యలు, కంటి రాపిడి వంటి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.వాహనదారులు మాట్లాడుతూ రోడ్డు నిర్మాణం మంచిదే కానీ దానిని సక్రమంగా నిర్వహించకపోతే ప్రజలకు ఇబ్బందులు తప్పవు. రోజూ దుమ్ము మేఘాల మధ్య ప్రయాణించడం చాలా కష్టమవుతోంది. అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని దుమ్ము తగ్గించే విధంగా నీటి ట్యాంకర్లను వినియోగించాలి అని కోరుతున్నారు.స్థానిక ప్రజలు అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని రహదారి నిర్మాణ పనులను శ్రద్ధగా కొనసాగించాలని, వాహనదారుల సమస్యలను తగ్గించే చర్యలు చేపట్టాలని మండల ప్రజలు వాహన చోదకులు సమీప అధికారులను విజ్ఞప్తి చేస్తున్నారు.


## పాఠశాలలను తనిఖీ చేసిన డీఈవో

**ప్రజాజ్యోతి-మొగుళ్ళ పల్లి (సెప్టెంబర్ 16):**



మండలంలోని రంగాపురం, మొగుళ్లపల్లి, కొరికిశాల గ్రామంలోని కేజీబీవీ, ఆదర్శ పాఠశాలలను, ఎంఈఓ కార్యాలయమును జిల్లా విద్యాశాఖ అధికారి ముద్దమల్ల రాజేందర్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలోని ఉపాధ్యాయుల, విద్యార్థుల రిజిస్టర్, ఎం డి ఎం రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి యుడైస్ లో నమోదయి ఉండాలన్నారు. రిజిస్టర్ లో ఉన్న ప్రతి విద్యార్థినీ ఎఫ్ ఆర్ ఎస్ మొబైల్ ఆప్ ద్వారా విధిగా అటెండెన్స్ నమోదు చేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. తరగతి గది బోధనలో ఎఫ్ ఎల్ ఎన్, ఎల్ ఐ పి అమలును పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించి, భోజన తయారీలో పలు జాగ్రత్తలు తీసుకుంటూ, నాణ్యమైన పౌష్టికాహారాన్ని విద్యార్థులకు అందించాలని మధ్యాహ్న భోజన కార్మికులకు సూచించారు. ఆయన వెంట జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ దుప్పటి రాజగోపాల్, మండల విద్యాశాఖ అధికారి లింగాల కుమారస్వామి, డి సి ఈ బి అసిస్టెంట్ సెక్రటరీ కిషన్ రెడ్డి ఉన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన జర్నలిస్టులు



**పరకాల, సెప్టెంబర్ 16, (ప్రజా జ్యోతి):**

పరకాల పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి ఎర్రం లత రాజుల కుమార్తె తనుశ్రీ పుష్పాలంకరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో పరకాల జర్నలిస్టులు, ఆర్యవైశ్య బంధు మిత్రులు, పట్టణ ప్రముఖులు, వ్యాపారస్తులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో బంధువులు, స్నేహితులు, ప్రముఖులు పాల్గొని కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు.

# తెలంగాణ విద్యార్థుల హక్కుల కోసం కొత్త పోరాటం వినయ్ భాస్కర్ డిమాండ్

**రాష్ట్ర ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్**



**హన్మకొండ 16 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):**

హైదరాబాద్ సచివాలయంలో మంగళవారం మరోసారి విద్యార్థుల సమస్యలపై చర్చ మిన్నంటింది. రాష్ట్ర ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్‌తో కలిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావును కలిసి నీట్ కౌన్సిలింగ్‌లో స్థానికత నిబంధనల సడలింపు కోసం వినతి పత్రం సమర్పించారు.ప్రస్తుతం మెడికల్ ఎంబీబీఎస్ సీట్ల కేటాయింపులో స్థానిక అభ్యర్థిగా పరిగణించబడటానికి విద్యార్థులు కనీసం నాలుగేళ్లపాటు తెలంగాణలో చదివి ఉండాలి.అయితే ఉద్యోగరీత్యా ఇతర రాష్ట్రాల్లో పనిచేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ మరియు బ్యాంకింగ్ రంగ ఉద్యోగుల పిల్లలు ఈ నిబంధన కారణంగా నష్టపోతున్నారు. విద్యార్థుల అనుభవాలుహైదరాబాద్‌కు చెందిన రమ్య తండ్రి రైల్వే ఉద్యోగి. ఉత్తరప్రదేశ్‌లో పోస్టింగ్ రావడంతో రమ్య అక్కడే ఇంటర్మీడియట్ పూర్తి చేసింది. ఇప్పుడు ఆమె నీట్ లో మంచి ర్యాంక్ సాధించినా, తెలంగాణలో స్థానికురాలిగా పరిగణించడం లేదని కుటుంబం తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది.వరంగల్ కు చెందిన మహేశ్ తండ్రి బ్యాంక్ మేనేజర్. ఆయన మహారాష్ట్రలో పని చేస్తున్నందున మహేశ్ అక్కడ ఇంటర్మీడియట్ చదివాడు. కానీ మహేశ్ మనసు మాత్రం ఎప్పుడూ తెలంగాణలోనే ఉంది. ఇప్పుడు మెడికల్ సీటు కోసం పోటీలో అతనికి న్యాయం జరగక పోతుందేమోఅన్నభయంకుటుంబాన్నివెంటాడుతోంది.కరీంనగర్ కు చెందిన సుష్మా తల్లి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి. తల్లిదండ్రులు ఆంధ్రప్రదేశ్ లో పనిచేస్తుండటం తో ఆమె అక్కడ చదివింది.మేము తెలంగాణ వాళ్లమే, కానీ చదువు కారణంగా మా భవిష్యత్తు అన్యాయానికి .గురవుతోంది అని ఆమె చెబుతోంది.వినయ్ భాస్కర్ డిమాండ్ఈ సమస్యల నేపథ్యంలో దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ,,తెలంగాణకు చెందిన విద్యార్థులు ఎక్కడ చదివినా వారి మూలాలు తెలంగాణ వేనని గుర్తించాలి.ఉద్యోగులు విధి రీత్యా పిల్లలను బయట చదివిస్తే వారికి అన్యాయం జరగకూడదు.నాలుగేళ్ల స్థానిక నిబంధన కారణంగా వేలాది విద్యార్థుల కలలు నాశనం అవుతున్నాయి. వెంటనే సడలింపులు ఇవ్వాలి అని అన్నారు.సీఎస్ స్పందన ఈ అభ్యర్థనపై సీఎస్ రామకృష్ణ రావు సానుకూలంగా స్పందించి, సంబంధిత శాఖలతో సమీక్ష చేస్తామని హామీ ఇచ్చారు.బీఆర్ఎస్ హామీ తెలంగాణ ప్రజలకోసం, విద్యార్థుల భవిష్యత్తుకోసం బీఆర్ఎస్ ఎప్పుడూ అండగా ఉంటుంది. కేసీఆర్, కేటీఆర్ ఎప్పటికీ న్యాయం జరిగేలా పోరాటం చేస్తారు అని వినయ్ భాస్కర్ గ గట్టిగా ప్రకటించారు.భవిష్యత్తులో ఆశలు ప్రస్తుతం ప్రతి సంవత్సరం వేలాది విద్యార్థులు నీట్ లో తెలంగాణ నుంచి పోటీ పడుతున్నారు. స్థానికత నిబంధనలో మార్పు వస్తే, రమ్య, మహేశ్, సుష్మాలాంటి వందలాది విద్యార్థులకు కొత్త ఆశలు మెరుగుతాయి.ప్రభుత్వం తీసుకోబోయే నిర్ణయం, తెలంగాణ విద్యార్థుల భవిష్యత్తుపై మైలురాయిగా నిలుస్తుందనే నమ్మకం తల్లిదండ్రుల్లో, విద్యార్థుల్లో కనిపిస్తోంది.

## బీఆర్ఎస్ నాయకుల విమర్శలు వ్యర్థం : కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు గంగం నర్సింహా రెడ్డి

**నర్మెట సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి):**



రైతుల సమస్యలపై ప్రభుత్వాన్ని తప్పుబడుతూ బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలు వాస్తవానికి దూరమని, ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నమని జనగాం జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షు లుగంగం నర్సింహారెడ్డి మండిపడ్డారు.రాష్ట్రంలో రైతులకు యూరియా సరఫరా సజావుగా జరిగేలా ప్రభుత్వం కేంద్రాన్ని ఒత్తిడి చేయడంతో, ఇప్పటికే అదనంగా 40 వేల మెట్రిక్ టన్నులు కేటాయించబడ్డాయని, రానున్న రోజుల్లో 80 వేల మెట్రిక్ టన్నులు చేరనున్నాయని ఆయన వివరించారు.బీఆర్ఎస్ పాలనలో రైతులు ఎరువుల కోసం క్యూలలో నిలబడ్డ రోజులు ఇంకా ప్రజలు మరచిపోలేదు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల అవసరాలను ముందే అంచనా వేసి, కేంద్రాన్ని ఒప్పించి సరఫరా పెంచించడం నిజమైన కృషి. కానీ వాస్తవాలను అంగీకరించలేక బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేయడం హాస్యాస్పదం" అని గంగం నర్సింహా రెడ్డి వ్యాఖ్యానించారు.రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ కట్టుబడి ఉందని, ఈ కీలక సమయంలో ప్రతిపక్షాలు అబద్దపు ప్రచారాలు ఆపి, రైతులకు మద్దతుగా నిలబడాలని ఆయన సూచించారు.

# బతుకమ్మ ఆడే స్థలాలను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, సెప్టెంబర్ 16:**







బతుకమ్మ పండుగ మరియు దసరా పండుగ సందర్భంగా భూపాలపల్లి పురపాలక సంఘ కార్యాలయం పరిధిలోగల పుల్లూరి రామయ్య పల్లి, మహబూబ్ పల్లి, భాస్కర్ గడ్డ మరియు వేషాలపల్లి లో గల బతుకమ్మ ఆడు స్థలాలను శ మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాస్ పరిశీలించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ బి. రజనీకర్ , మున్సిపల్ టెక్నికల్ ఆఫీసర్ బి. మానస , మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ నవీన్ , వర్క్ ఇన్స్పెక్టర్ లు మరియు వార్డులకు సంబంధించిన జవాన్లు అందరూ పాల్గొనడం జరిగినది బతుకమ్మ ఆడు స్థలాలలో ప్రజలకు సమకూర్చవలసిన అవసరాల గూర్చి చర్చించి వాటిని తూచా తప్పకుండా అమలు పరచాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు, బతుకమ్మ ఆడు స్థలాలు చదును చేయుట, లైటింగ్ అరేంజ్మెంట్స్ మరియు చెరువుల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రజలకు తగు జాగ్రత్తలు తెలియపరుస్తూ కార్యాలయము సిబ్బంది ఎప్పటికప్పుడు సూచనలు, తెలియపరుస్తుండాలని తెలియజేశారు.అదేవిధంగా పట్టణ పరిధిలో గల మహబూబ్ పల్లి యందు సీసీ రోడ్ నిర్మాణ పనులను మరియు భాస్కర్ గడ్డ యందు సిసి డ్రైన్ నిర్మాణ పనులను పరిశీలించి తగు సూచనలు ఇవ్వడం జరిగినది.

## మానేరు వాగులో చిక్కుకున్న ఇసుక ట్రాక్టర్లు

**స్థానికుల సహాయంతో బయటపడ్డ పదిమంది కార్మికులు**

**సుల్తానాబాద్, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి):**



మండలంలోని గట్టెపల్లి మానేరు వాగులో ఇసుక ట్రాక్టర్లు చిక్కుకోవడంతో పదిమంది కార్మికులు వాగులో ఇరుక్కుపోయారు. మంగళవారం ఉదయం ఇసుక తీసుకు వచ్చేందుకు గ్రామానికి చెందిన మూడు ట్రాక్టర్ యజమానులు తమ ట్రాక్టర్లతో వాగులోకి వెళ్లడంతో ఒకేసారి వాగులో వరద పెరగడంతో ఇసుక నింపుతు న్న కార్మికులు ఓమహిళతోపాటు వాగులో చిక్కుకుపోయారు. కార్మికులు లబోదిబోమంటూ గగ్గోలు పెట్టారు. ట్రాక్టర్ యజమా నులు గ్రామస్తులకు సమాచారం అందించడంతో తాళ్ల సహాయంతో వాగులోకి వచ్చిన గ్రామస్తులు కార్మికులు రక్షించారు. దీంతో పదిమంది కార్మికులు ఊపిరి పీల్చుకున్నారు. పెద్ద ప్రమాదం తప్పిందని గ్రామస్తులు చర్చించుకున్నారు.

## ఇన్చార్జి తాహసిల్దార్ కలిసిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు

**సుల్తానాబాద్ సెప్టెంబర్ 16(ప్రజా జ్యోతి)**



ఇటీవల సుల్తానాబాద్ ఇన్చార్జ్ తహసీల్దార్ గా బాధ్యతలు స్వీక రించిన రాకేష్ ని కాంగ్రెస్ పార్టీ సుల్తానాబాద్ యువ నాయకులు అంతటి సాగర్ గౌడ్,అంతటి అభినవ్ గౌడ్ మర్యాద పూర్వ కంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. వారితో పాటు చిన్నకల్వల మాజీ సర్పంచ్, ఏరుకొండ రమేష్ గౌడ్ ఉన్నారు.

## వసతి గృహాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



**చొప్పదండి, సెప్టెంబర్ 16(ప్రజా జ్యోతి):** చొప్పదండి లోని సమీకృత బాలుర వసతిగృహం, సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలను జిల్లా అదనపు కలెక్టర్ తానాజీ వాకడే మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. వసతి గదులను టాయిలెట్లను పరిశీలించారు. శిథిలావస్థలో ఉన్న భవనాలు వెంటనే తొలగించాలని, టాయిలెట్లకు సంబంధించిన మరమ్మతు పనులు వెంటనే చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగరాజు,తాసిల్దార్ నవీన్ కుమార్, ఆర్ఐ త్రిపాల్ సింగ్, ఎంపీడీవో వేణుగోపాలరావు, ఎంపీఓ రాజగోపాల్ రెడ్డి, మున్సిపల్ ఏఈ నరేష్, ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ అంజయ్య,వార్డుఅధికారులు,హాస్టల్ వార్డెన్లు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన గొల్లపల్లి విద్యార్థులు

**ఎల్లారెడ్డిపేట ప్రజా జ్యోతి (సెప్టెంబర్ 16)**

ఎల్లారెడ్డిపేట మండలం కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం రోజు భారతీయ ఫౌండేషన్ వారు నిర్వహించిన ఇంగ్లీష్ సబ్జెక్టులో మండల స్థాయిలో ఎస్సే రైటింగ్ కాంపిటేషన్ మరియు డిబేట్ కాంపిటేషన్ నిర్వహించడం జరిగింది. ఇట్టి కాంపిటేషన్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాచర్ల గొల్లపల్లి విద్యార్థులు ఎస్సె రైటింగ్ లో త్రిపుర ,జి శ్రీ వేణి రెడ్డి ,సహస్ర ,మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగింది .జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీధర్ మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## అబ్దుల్ నాగారం పాఠశాలలో ఉపాధ్యాయునికి ఘన సన్మానం

**తరిగొప్పుల, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి):** మండలంలోని అబ్దుల్ నాగారం ప్రాథమిక పాఠశాలలో పదోన్నతి బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయుడు బత్తిని వీరస్వామి ఉపాధ్యాయులు ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా అతిథులుగా హాజరైన తెలంగాణ సీడ్స్ మాజీ డైరెక్టర్ అర్జుల సంపత్ రెడ్డి, సెకండరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి మాట్లాడుతూఉపాధ్యాయ వృత్తి పట్ల వీరస్వామి చూపిన అంకితభావం, విద్యార్థుల సంఖ్య పెంచడంలో చేసిన కృషి, పాఠశాలను ఆదర్శ పాఠశాల స్థాయికి చేర్చడంలో పోషించిన పాత్రను ప్రశంసించారు. ఆయన సుదీర్ఘకాలం చేసిన సేవలు విద్యార్థులు, తల్లిదండ్రుల మన్ననలను అందుకున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుజాత, స్వరూప, లిల్లీ మేరీ, సంతోష్ కుమార్, సుదర్శన్ బాబు, ఖాదర్ పాషా,




రాజు, మధు, తల్లిదండ్రులు మూల మహేష్, సుధాకర్, శైలజ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడి అరెస్టు

**మూడు కేసు లలో 23. 6 గ్రామ్స్ బంగారం,**

**45 తులాల వెండి వాటి విలువ 1, 93,000 రూపాయలు స్వాధీనం చేసుకున్న పోలపోలీసులు**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), సెప్టెంబర్ 16:** జల్సాలకు అలవాటుపడి వరుసగా దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు మంగళవారం గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో డీసీపీ కరుణాకర్ నిందితుడి అరెస్టు వివరాలు డిసిపి కరుణాకర్ వెల్లడించారు. నిందితుని వివరాలు: కవ్వం పల్లి అరుణ్ కుమార్ తండ్రి రాజయ్య, 23 సంవత్సరాలు, కులం ఎస్సీ మాదిగ, రమేష్ నగర్, గోదావరిఖని. స్వాధీనం చేసుకొన్నా వాటి వివరాలు: 23. 6 గ్రామ్స్ బంగారం దాని విలువ 1, 71,000, 45 తులాల వెండి దాని విలువ 22,000 తోపాటు నగదు 500 గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సెప్టెంబర్ 10 11 తేదీలలో విఠల్ నగర్ లో రాత్రి పూట ఇండ్లలో గుర్తి తెలియని వ్యక్తి దొంగతనాలకు పాల్పడినారు అని బాధితులు ఫిర్యాదు చేయగా గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి, ఎస్ ఐ లు, క్రైమ్ పార్టీ సిబ్బంది తో టీమ్ లుగా ఏర్పాటు చేసి నిందితుని కోసం గాలింపు చర్యలు చేపట్టగా దానిలో భాగంగా ఈరోజు 5- ఇన్ క్లైన్ ప్రాంతంలో అనుమానాస్పదంగా ఒక వ్యక్తి తిరుగుతున్నాడని నమ్మదగిన సమాచారం మేరకు సిఐ సిబ్బందితో కలిసి అక్కడకి వెళ్లగా పోలీసు వారిని చూసి పారిపోవడానికి ప్రయత్నిస్తున్న వ్యక్తిని పట్టుకుని అతని తనిఖీ చేయగా బంగారం, వెండి వస్తువులు, నగదు లభించగా వాటి గురించి వివరాలు అడగగా అతని పేరు కవ్వం పల్లి అరుణ్ కుమార్ అని తన వద్ద ఉన్నవీ గత రెండు రోజుల క్రితం గోదావరిఖని విఠల్ నగర్ లో దొంగతనం చేసిన ఆభరణాలని అవి అమ్మడానికి వెళుతున్నానని తెలపడం జరిగింది. వెంటనే నిందితుడిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ తరలించి అరెస్ట్ చేసి రిమాండ్ తరలిస్తున్నట్టు డిసిపి తెలిపారు. నిందితుడు ఒక్కడే దొంగతనాలకు పాల్పడిన ఇతనికి ఎవరైనా సహకరించారా అనేది విచారణ జరుగుతుంది. సాంకేతిక పరంగా కూడా ఆధారాలు సేకరించి నిండి తునికి ఒకవేళ సహకరించినట్లయితే వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వివరాల్లోకి




వెళితే.... నిందితుడు కవ్వం పల్లి అరుణ్ కుమార్, డిగ్రీ స్టూడెంట్. నిందితుడు చెడు అలవాట్లకు బానిసగా మారి జల్సాల కోసం సులభంగా డబ్బులు సంపాదించడం కోసం దొంగతనాలకు పాల్పడుతున్నాడు. దానిలో భాగంగా విఠల్ నగర్ ప్రాంతంలో అర్ధరాత్రి సమయంలో తిరుగుతూ తాళం వేసిన ఇళ్లను గుర్తించి వెనుక డోర్ నుంచి లోపలికి వెళ్లి ఇంట్లో ఉన్న విలువైన వస్తువులను దొంగతనాలు పాల్పడుతున్నాడు. దొంగతనం చేసిన వస్తువును అమ్మగా వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తూన్నాడు.

**ప్రజలకు పోలీస్ వారి విజ్ఞప్తి:** రాబోయే దసరా సెలవుల సందర్భంగా విహారయాత్రలకు, బంధువుల ఇళ్లకు వెళ్లేవారు తప్పకుండా పోలీస్ వారికి సమాచారం అందించాలి. బయటకు వెళ్ళేటప్పుడు మీమీ ఇండ్లలో ఉన్నటువంటి విలువైన వస్తువులను ఇండ్లలో వదిలి వెళ్ళకూడదు. లాకర్లో గాని, బ్యాంక్ లలో భద్రంగా ఉంచుకోవాలి. మీ చుట్టుపక్కల వారికి సమాచారం ఇచ్చి ఇంటిని గమనిస్తూ ఉండాలని తెలపాలి. అదే విధంగా పోలీసు వారికి సమాచారం అందించినట్లయితే మీ మీ ప్రాంతాలలో పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుంది అని డీసీపీ తెలిపారు. దొంగతనం కేసులో నిందితుని పట్టుకోవడం కోసం కృషి చేసిన ఎస్ఐ అనూష, క్రైమ్ పార్టీ హెడ్ కానిస్టేబుల్ రమేష్, సదానందం, కానిస్టేబుళ్లు మధు కర్, మధుసూదన్, రమేష్ లకు క్యాష్ రివార్డ్ అందజేసి డిసిపి అభినందించారు

# ఆత్మరక్షణకు, క్రమశిక్షణకు కరాటే దోహదపడుతుంది

**సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమత ఫౌండేషన్ చైర్మన్ దుర్గం నగేష్**

**ఎన్టిపిసి ,(ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 16:** ఆత్మరక్షణకు, క్రమశిక్షణకు కరాటే దోహదపడుతుందని ప్రతి ఒక్కరు కరాటే నేర్చుకోవాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ అన్నారు. మంగళవారం స్థానిక అన్నపూర్ణ కాలనీలోని యుపిఎస్ దుర్గయ్య పల్లె పాఠశాలలో సమతా సైనిక దళ్ టి పి సి కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 14న హైదరాబాదులో జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో గెలుపొందిన విజేతలకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి దుర్గం ప్రమీల నగేష్ దంపతులు హాజరై బ్లాక్ బెల్ట్ గ్రాండ్ ఛాంపియన్షిప్ 2025 గెలుపొందిన మల్లెపల్లి మల్లేపల్లి మంజునాథ్ ను, మరో విజేత శ్రీవల్లిని, కరాటే కోచ్ రాము మాస్టర్ లను శాలువాతో ఘనంగా సన్మానించారు. మిగతా బంగారు, రజత, కాంస్య పథకాలు సాధించిన విజేతలను అభినందిస్తూ స్వీట్లు తినిపించారు. అనంతరం మాట్లాడుతూ మనిషి శారీరకంగా మానసికంగా ఉత్సాహంగా ఉండడానికి ఆటలు ఆడటం నేర్చుకోవడం ఆరోగ్యానికి చాలా మంచిదని అన్నారు. అలాగే కరాటే నేర్చుకోవడం వల్ల ఆరోగ్యంతో పాటు ఆత్మరక్షణకు ఆయుధంలా ఉపయోగపడుతుందని చెప్పారు.విద్యార్థులు,యువతులు, మహిళలు ఖచ్చితంగా కరాటే నేర్చుకోవాలని తెలియజేశారు. మల్లేపల్లి మంజునాథ్ జాతీయస్థాయి కరాటే పోటీల్లో ఛాంపియన్షిప్ సాధించినందుకు గర్వంగా ఉందన్నారు. శిక్షకులు క్రమశిక్షణ, పట్టుదలతో కృషి చేస్తే అందరికి ఇలాంటి అవకాశాలు వస్తాయని తెలిపారు.